# ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి డా. శ్రవణ్ దాసోజు బహిరంగ లేఖ

**విషయం: కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు మీరు నేర్పుతున్నది "గ్రామ స్వరాజ్యమా"? లేక మీ "బూతుల సామ్రాజ్యమా"?**

## గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి!!!

రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సంస్కారం, అభివృద్ధిని విస్మరించి అహంకారపు బూతు భాషా పాలనకు దిగజారిన మీ వైఖరి పట్ల నిరసనగా, దిగజారిన మీ రాజకీయ ధోరణిపై జాలితో ఈ లేఖ.

**మీ భాష మనిషి భాషలా లేదు..** సభ్య సమాజం అసహ్యించుకునే **నీచమైన పశుభాషలా ఉంది.** మీరు ఒక రాష్ట్రానికి **ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోయి**, బాధ్యత గల పదవిలో ఉండి కూడా **వీధి రౌడీల కంటే హీనంగా** మాట్లాడుతున్నారు. మొన్న కొడంగల్ వేదికగా సర్పంచ్‌లతో మీరు జరిపిన సమావేశం చూసిన తర్వాత, **రాజకీయమంటే రౌడీయిజం,** రాజకీయమంటే **గుండాయిజం,** రాజకీయమంటే **కొన్ని కులాల కుమ్ములాటలేనన్నట్టు, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిగజార్చుతూ ముఖ్యమంత్రి కుర్చీకున్న విలువను కూడా సర్వనాశనం చేస్తున్నందుకు బాధ కలిగింది**

**అనేక కష్టనష్టాలను ఓర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాటు అహర్నిశలు శ్రమించి అన్ని రంగాలలో అచంచలమైన అభివృద్ధిని సాధించిన బాధ్యతగల పెద్దమనిషిగా, కేసీఆర్ గారు** ప్రజాస్వామ్యబద్ధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయట్లేదు అని, **మీ** ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, **'పాలనను పక్కనపెట్టి నీతిమాలిన విమర్శలు చేయవద్దు' అని హితవు పలికారే తప్ప, తన ప్రసంగంలో కనీసం మీ పేరు కూడా ఉచ్చరించకుండా తన హుందాతనాన్ని చాటుకున్నారు. వాస్తవానికి ఒక ముఖ్యమంత్రిగా ఆ పెద్దాయన మాటల్లోని ఆవేదనను అర్థం చేసుకుని, చేసిన తప్పులు సరిదిద్దుకోవాలి. కానీ, ఆ కనీస సంస్కారం లేని మీరు,** ప్రభుత్వ వైఫల్యాలను **కప్పిపుచ్చుకోవడానికి పిచ్చివాడిలా ఊగిపోతూ, కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు గార్లపై ప్రయోగించిన భాష అత్యంత జుగుప్సాకరం. మీ** ఈ అనాగరిక వైఖరిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. **మీ అరాచక వైఖరి, మీ ఫ్రస్ట్రేషన్, మీ పిచ్చి పతాక స్థాయికి చేరాయి అనడానికి నిదర్శనాలు ఇవిగో:**

## గ్రామ స్వరాజ్యానికి రథసారథులైన సర్పంచులకే, మీ 'మటన్ షాప్' పాలన పాఠాలా?

కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఎన్నో ఆశలతో, గ్రామాన్ని బాగు చేసుకోవాలనే తపనతో ఆ సమావేశానికి వచ్చారు. **ఒక ముఖ్యమంత్రిగా మీరు నేర్పాల్సింది:** రాజ్యాంగం (73వ సవరణ) కల్పించిన 29 అధికారాల గురించి, నిధులు, విధులు, అధికారాల వినియోగం, గ్రామ ప్రణాళికల గురించి. కానీ **మీరు చేసింది: "తోలు తీస్తా", "పేగులు తెంచుతా", "పండబెట్టి తొక్కుతా"** అంటూ మీ "మటన్ షాపు భాష" వినిపించారు. **గ్రామ ప్రథమ పౌరులకు (First Citizens of Village) మీరు ఇచ్చే గౌరవం ఇదేనా? వాళ్లు మీ నుంచి నేర్చుకోవాల్సిన స్ఫూర్తి పాఠాలు ఇవేనా?వాళ్ళు ప్రజా సేవకులా? లేక మీ రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి వాడుకునే కిరాయి సైన్యం అనుకుంటున్నారా?**

## "డిగ్నిటీ ఆఫ్ లేబర్" (Dignity of Labor) తెలియని అజ్ఞానం

అమెరికా, యూకే వంటి దేశాల్లో ఎవరి పనులు వాళ్ళు చేసుకోవడాన్ని, ఎవరి ప్లేట్లు వాళ్లే కడుక్కోవడాన్ని చాలా పవిత్ర కార్యంగా భావిస్తారు. కేటీఆర్ గారు అమెరికాలో ఒక బహుళజాతి కంపెనీలో (MNC) ఉన్నత ఉద్యోగం చేస్తూ, కష్టపడి పైకి వస్తే.. దాన్ని "బాత్రూంలు కడగడం, చిప్పలు కడగడం" అంటూ మీ స్థాయికి తగ్గట్టుగా మాట్లాడారు. **ఎవరి ప్లేట్లు వాళ్ళు కడుక్కుంటే తప్పేంటి? కష్టపడి పనిచేస్తే తప్పేంటి? ఆఖరికి ఇతరుల ప్లేట్లు కడిగినా అది సేవ అవుతుంది తప్ప తప్పు కాదు.** కష్టపడి పైకి వచ్చిన వారికి ఆ విలువ తెలుస్తుంది.. మీలాగా అడ్డదారులు తొక్కి, బ్లాక్ మెయిల్ చేసి పైకి వచ్చిన వారికి అది "చిప్పలు కడగడం" లాగే కనిపిస్తుంది. మీ ఈ భూస్వామ్య పోకడలు మరియు నడమంత్రపు పెత్తందారీ ధోరణి అక్కడి శ్రమజీవులను అవమానించడం కాదా? **ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్‌గా పనిచేసినా, మీకు కనీస సంస్కారం అబ్బలేదంటే, మీ గుణమే గుడిసెడ్డట్లుంది.**

## కేటీఆర్ గారు ఆంధ్రాలో చదివారని నిరంతరం అసూయతో ఏడ్చే మీరు... ఆంధ్రా అల్లుడిని తెచ్చుకొని ఇల్లరికం ఎందుకు పెట్టుకున్నారు?.

- **లగచర్ల పాపం:** కేవలం మీ ఆంధ్రా అల్లుడి కోసం, ఆయన ఫార్మా కంపెనీల కోసమే కదా... లగచర్లలోని అమాయక గిరిజన రైతుల భూములు లాక్కొని, వారిని జైళ్ల పాలు చేసి గోస పెడుతున్నది?.
- **సింగరేణి సొమ్ముతో జల్సాలు: సింగరేణి కార్మికుల కష్టార్జితం 100 కోట్లు ఖర్చు పెట్టి, మెస్సీ (Messi) ఆట చూపించడానికి అదే ఆంధ్రా అల్లుడిని, మీ మనవడిని తీసుకుపోలేదా? ప్రజల సొమ్ముతో తాతా మనవడు ఆటలాడుకోవడం నేరం కాదా?**

## పసిపిల్లల ముందు సైతం విషం కక్కిన "నీచ" సంస్కారం

మొన్నటికి మొన్న రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ సాక్షిగా మీరు చేసిన నిర్వాకం మాకు ఇంకా గుర్తుకుంది. అక్కడ ఉన్నది అమాయకపు పాఠశాల విద్యార్థులు. ఒక ముఖ్యమంత్రిగా మీరు పిల్లలకు దేశం గురించి, భవిష్యత్తు గురించి చెప్పాలి. కానీ మీరేం చేశారు? ఆ పసిపిల్లల సాక్షిగా, 75 ఏళ్ల వయసున్న, తెలంగాణను సాధించిన కేసీఆర్ గారిని ఉద్దేశించి.."బట్టలూడదీసి... లాగులో తొండలు వేస్తా అంటూ అత్యంత జుగుప్సాకరమైన పదజాలం వాడారు. బడి పిల్లలకు, సమాజానికి మీరు నేర్పుతున్నది ఇదేనా? వేదిక ఏదైనా సరే, ముందున్నది పిల్లలా, పెద్దలా అనే తేడా లేకుండా విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారు.

## గడచిన 24 నెలల్లో మీ "ఘన" కార్యాలు ఇవేనా? (Corruption & Licensed Loot)

కేసీఆర్ గారిని విమర్శించే ముందు, గడచిన 2 ఏళ్ళలో, మీరు తెలంగాణకు చేసిన ఆర్థిక విధ్వంసం, ద్రోహం గురించి మాట్లాడదామా?

- **RR Tax**: ఆర్ఆర్ టాక్స్ (RR tax) పేరు మీద, రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సర్వనాశనం చేసింది నిజం కాదా?.
- **లిక్కర్ దందా**: ఎక్సైజ్ శాఖలో లిక్కర్ లైసెన్సుల పేరుతో జరిగిన కోట్లాది రూపాయల దందా నిజం కాదా?.
- **మూసీ లూటీ**: లక్షా యాభై వేల కోట్లతో (1.5 Lakh Crores) మూసీని బాగు చేస్తామనే (Mane) సాకుతో **HYDRAA** ద్వారాపేదల ఇళ్లు కూల్చి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి మీ ఢిల్లీ బాసులకు కప్పం కట్టడానికి వేసిన స్కెచ్ కాదా?.

- **రియల్ ఎస్టేట్ బ్రోకరిజం: ఫ్యూచర్ సిటీ** పేరుతో "రియల్ ఎస్టేట్ బ్రోకరిజం" కోసం సాగించిన అధికార దోపిడీ కాదా
- **పర్యావరణ విధ్వంసం**: అమాయక మూగ జీవాలను చంపి, చెట్లను నరికి, హెచ్‌సియు (HCU) భూములను తాకట్టు పెట్టి, రియల్ ఎస్టేట్ దందా చేయాలనుకుంది నిజం కాదా?
- **ఈవెంట్ల పేరుతో దందా**: ఆ మధ్య మిస్ వరల్డ్ **(Miss World)** పేరు మీద రూ. 200 కోట్లు ఖర్చు పెట్టి, ఈవెంట్ల నిర్వహణలో జరిగిన వందల కోట్ల నిధుల దుర్వినియోగం; **మిస్ ఇంగ్లాండ్ మిల్ల మ్యాగీ, ఇంకా తోటి మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణలు మీ నీచమైన కుసంస్కార నేరపూరిత పరిపాలనకు నిదర్శనం కాదా?**
- **రూ. 200 కోట్లతో తాతా మనవడు ఆడుకోవడం కోసం**, మెస్సీ తో ఫుట్‌బాల్ పేరుతో ప్రభుత్వనిధులు దుర్వినియోగం చేయడం, **ఫోటోలంటూ వందల కోట్ల రూపాయలు వసూళ్లు చేయడం** మోసం కాదా? ఇన్ని మోసాలు చేస్తూ, ప్రశ్నిస్తే నేరమవుతుందా?.

## కేసీఆర్ గారి అభివృద్ధి vs మీ విధ్వంసం

రేవంత్ రెడ్డి గారు.. మీరు ఎంత బూతులతో బుకాయించినా, కేసీఆర్ పాలనలో సాధించిన విజయాల గణాంకాలు నిజం చెబుతాయి:

- **తలసరి ఆదాయం:** 2014లో ₹1.24 లక్షలు ఉంటే, 2023 నాటికి అది ₹3.17 లక్షలకు పెరిగింది.
- **GSDP: 2014లో ₹4 లక్షల కోట్లు ఉంటే, 2023 నాటికి అది 15 లక్షల కోట్లకు పెరిగింది. దేశంలోనే అత్యధిక వృద్ధి రేటు** (11-12%) నమోదు చేసింది కేసీఆర్ పాలన.
- **వ్యవసాయం:** 68 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి తెలంగాణను "రైస్ బౌల్ ఆఫ్ ఇండియా"గా మార్చారు.
- **ఇంటింటికీ తాగు నీరు ఇచ్చారు,** కరెంట్ కష్టాలు తీర్చారు, ఐటీ, ఫార్మా పరిశ్రమలను మరింత పెంచారు. వ్యవసాయ రంగాన్ని, కాళేశ్వరం మరియు ఇతర అనేక సాగునీటి ప్రాజెక్టుల ద్వారా, చెక్ డాం ల ద్వారా సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేసి, రైతుబంధు లాంటి పథకాల ద్వారా రైతును రాజుగా మార్చారు. కరువుతో అల్లాడిన నేలని 'అన్నపూర్ణ' గా మార్చి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెచ్చింది కేసీఆర్ గారి పాలన
- **కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, కెసిఆర్ కంటి వెలుగు** వంటి మానవతా పథకాలతో, దేశానికే దార్శనికుడిగా హిమాలయ శిఖరం వలె కేసీఆర్ నిలబడితే...

మరి మీరు?.**తెలంగాణ అస్తిత్వంపై దాడి చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చివేయడం, ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టడం, భూములు అమ్మడం, అప్పులు తేవడం, రియల్ ఎస్టేట్ దందాలకు పాల్పడటం, అక్రమ వసూళ్లు, కూల్చివేతలు తప్ప మీరు సృష్టించిన ఒక్క ఆస్తి, చేసిన అభివృద్ధి చూపించగలరా?.**

***ఆ భగవంతుడు కొందరిని పొడుగ్గా పుట్టిస్తాడు, మరికొందరి పొట్టిగా పుట్టిస్తాడు.. ఆ కోవలోనే హరీష్ రావు గారు పొడుగ్గా ఉండవచ్చు మీరు పొట్టిగా ఉండవచ్చు, అంత మాత్రం చేత శరీరాకృతి సైతం రాజకీయాలలో విమర్శలకు వాడుకోవటం, కనీస సభ్యత, సంస్కారం లేని మీ కురచబుద్ధికి నిదర్శనం.***

## ఎన్నికలంటే ఎందుకంత వణుకు?

"అన్ని ఎన్నికల్లో గెలిచాం" అని విర్రవీగుతున్నారు కదా.. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మీ మద్దతుదారులు అనేక అకృత్యాలకు, అవినీతికి పాల్పడ్డప్పటికీ, ఏకంగా 6,000+ మంది ఓడిపోయినప్పుడు మీకు సిగ్గు ఎందుకు రాలేదు? మీకు నిజంగా దమ్ముంటే, పార్టీ ఫిరాయించిన ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రండి. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తుల మీదే జరుగుతాయి కదా.. అవి పెట్టడానికి ఎందుకు భయపడుతున్నారు?.

**"ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం" అన్నట్లుగా, ఇంకా మూడేళ్ల పరిపాలన వ్యవధి ఉండగానే, 2028 ఎన్నికల్లో ప్రజలకు సంబంధం లేకుండా మేమే గెలుస్తామని, అప్రజాస్వామికంగా ఉత్తుత్తి ఊకదంపుడు బూతు ఉపన్యాసాలతో విర్రవీగడం మీ ఆదిపత్య అహంకారానికి ప్రతీక. ప్రజల్లో మీ పట్ల వ్యతిరేకత నెలకొంది అని, తెలంగాణ రైసింగ్ అంటూ, మసి పూసి మారేడు కాయలు చేస్తే, చైతన్యవంతమైన తెలంగాణ సమాజంలో ఓట్లు పడవు, మీ కుట్రలు కుతంత్రాలు, టక్కు టమారా విద్యలు చలామణి కావు..**

కేసీఆర్ గారు రాష్ట్రాన్ని నిర్మించిన **BUILDER**. మీరు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తూ, కమీషన్ల కోసం, అక్రమ సంపాదన కోసం అమ్ముకుంటున్న **BROKER**. బిఆర్ఎస్ హయాంలో **ప్రజలు పథకాల** గురించి చర్చించుకునేవారు. ఇప్పుడు మీ హయాంలో **మీ బూతుల** గురించి చర్చించుకుంటున్నారు. తెలంగాణకు కావాల్సింది మీరు నేర్పే **"బూతు వాగ్వాదం"** కాదు, **"సామాజిక విలువలు"**. **ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏ రకంగా నైతే జవహర్లాల్ నెహ్రూ మరియు మహాత్మా గాంధీ గార్లపై దాడి చేస్తుండ్రో, అదేరకమైన అనైతికదాడి ముఖ్యమంత్రిగా మీరు కెసిఆర్ గారిపై పై చేయటం సహించరాని నేరం.**

**సింహం మౌనాన్ని చూసి ఎగిసిపడకు!** పులి చర్మం కప్పుకున్నంత మాత్రాన నక్క పులి కాలేదు. కేసీఆర్ గారు సాధించిన తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చున్నంత మాత్రాన మీరు నాయకుడు కాలేరు. కనీసం కావాలనే ప్రయత్నం కూడా చేయట్లేదు. కేసీఆర్ మౌనం ఒక తుఫానుకు ముందు ఉండే నిశ్శబ్దం. ఆయన ఒక్కసారి బయటకు వస్తే, మీ "తోలు తీసే" ప్రగల్భాలు, మీ "కుసంస్కార వికృత అరుపులు, పైశాచిక పోలికేకలు" ప్రజల ఆక్రోశం అనే ప్రవాహంలో కొట్టుకుపోతాయి.

**మటన్ షాపులో నువ్వే ఉండాలి!** కేసీఆర్ గారు మటన్ షాపులో పనిచేయాలా? తెలంగాణను కోసి, ముక్కలు చేసి, మీ ఢిల్లీ బాసులకి "బిర్యానీ" వండి పెడుతున్నది మీరు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, రైతుల పొట్టలు కొడుతుంది మీరు.. **నిజమైన మటన్ షాపు ఓనర్ మీరే రేవంత్ రెడ్డి గారూ! అలవి గాని డిక్లరేషన్లతో, అనేక వాగ్దానాలతో, 42% రిజర్వేషన్లు అంటూ ప్రజలను నమ్మించి గొంతు కోయడంలో మీకు ఉన్న ఎక్స్-పీరియన్స్ మరెవరికీ లేదు.**

**అరిచింది చాలు... అసలు రంగు బయటపడింది!** మీరు సీఎం అయ్యాక హుందాగా ఉంటారని జనం అనుకున్నారు. కానీ కొడంగల్‌లో మీరు "మీ కుసంస్కార వికృత అరుపులు, పైశాచిక పోలికేకల వల్ల", మీలో ఉన్న ఆ పాత "వీధి రౌడీ" బయటపడ్డాడు. **అలాగే, కాంగ్రెస్ కండువా కప్పుకున్నంత మాత్రాన, మీకు గాంధీ బుద్ధులు రాలేదు, పక్క రాష్ట్రపు ఫ్యాక్షన్ బుద్ధులు వచ్చినట్లుంది.**

**ప్రజలే నీ తోలు తీస్తారు!** రైతు బంధు రాక, రుణమాఫీ కాక, ఆరు గ్యారంటీలు అమలు కాక రగిలిపోతున్న జనం... వచ్చే ఎన్నికల్లో మీ తోలు తీసి డప్పు కొట్టడం ఖాయం. అప్పుడు మీరే మటన్ షాపు పెట్టుకోవాల్సి వస్తుంది! **ఇప్పటికైనా మీ బూతు భాష మార్చుకోండి. కాంగ్రెస్ పార్టీ నిజమైన మూల సిద్ధాంతాలను వంట పట్టించుకుని అవినీతి రహిత పరిపాలన కొనసాగించండి**, ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయండి, లేదంటే ప్రజలు తమ ఓటు ద్వారా మీ తలరాతను మారుస్తారు.

**మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో**

**రాజ్యాంగవిలువలను, ప్రజాస్వామ్యసంస్కారాన్ని, తెలంగాణఆత్మగౌరవాన్ని కాంక్షించే ఒక సగటుపౌరుడు**



**Dr Sravan Dasoju, Member of the Legislative Council**

**Bharata Rashtra Samithi**